క్లుప్తంగా

నియామకం



గీసుకొండ : మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్లకు చెందిన గజ్జి రాజు పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాజుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆదివారం నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాజు పటేల్ మీడియాతో మాట్లాడారు. కులస్తుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించారంటూ నాయకులు కటకం పెంటయ్య, గోపాల నవీన్ రాజు, గోలి రాజయ్య, గజ్జి రవి, కటకం సురేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ



పర్వతగిరి : విద్యుదాఘాతంతో రెండు కాళ్లు పోగొట్టుకున్న మండలంలోని ఏనుగల్ శివారు ఎస్‌జితండాకు చెందిన విద్యుత్ శాఖ అన్‌మెన్ కార్మికుడు బాలును హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదివారం పరామర్శించారు విద్యుదాఘాతానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

కార్పొరేటర్‌కు



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన్ను మొగిలిచర్లలోని నివాసంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు వనపర్తి సాంబయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ధర్మారెడ్డి పరామర్శించారు. తొలుత సాంబయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మాజీ సర్పంచ్‌కు..

సంగెం : మాజీ సర్పంచ్ గుండేటి బాబు కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరామర్శించారు. వైద్య చికిత్సపై అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మాజీ వార్డు సభ్యుడికి..

రాయపర్తి : మండలంలోని మైలారం మాజీ వార్డు సభ్యుడు పరుపాటి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ను బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతాకుల మధూకర్‌రెడ్డి, ఐత రాంచందర్, గజవెల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

విద్యారణ్యపురి: కాజీపేట మండలంలోని సోమిడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే (బీసీ) మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం (2025 – 2026)లో డిగ్రీ కోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 24న స్పాట్ కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.సునీత తెలిపారు. బీఎస్సీ (ఎంపీసీఎస్, ఎంఎస్‌సీఎస్, ఎంఎస్‌డీఎస్, బీజెడ్‌సీ, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏ (ఇపీహెచ్) గ్రూపుల్లో అడ్మిషన్లు పొందాలని పేర్కొన్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థినులు స్పాట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరై నేరుగా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. గురుకుల కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినులకు ఉచిత నాణ్యమైన విద్య, వసతి, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అధునాతనమైన కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్ కూడా ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు.

విద్యార్థులు హాస్టళ్లలో చేరేనా..?

- మూతపడ్డ ఎస్సీ, బీసీ హాస్టళ్లు
- భూవసతి లేక ఓగ్లాపూర్‌లో ఎంజేపీ..

సంగెం : ఒకప్పుడు ప్రభుత్వ హాస్టళ్లలో సీటు దొరకని పరిస్థితి ఉండగా ప్రస్తుతం హాస్టళ్లకు విద్యార్థులు కరువైన దుస్థితి మండలంలో నెలకొంది. విద్యార్థుల్లేక హాస్టళ్లు వెలవెలబోతున్నాయి. విద్యార్థులు చేరకపోవడం, ప్రభుత్వం సైతం హాస్టళ్ల పూర్వవైభవం దిశగా చర్యలు తీసుకోకపోవడంతో మూతపడుతున్నాయి. మండల కేంద్రంలో 2003లో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు నిర్మించారు.

హాస్టళ్లకు ఆదరణ కరువు

మండలంలోని హాస్టళ్లను అద్దె గృహాల్లో ప్రారంభించినప్పుడు, తర్వాత నూతన భవనాలు నిర్మించినప్పుడు విద్యార్థులకు సీటు దొరకడం కష్టంగా ఉండేది. సీటు కోసం విద్యార్థులు పోటీ పడేవారు. అనంతరం హాస్టళ్లకు ఆదరణ కరువైంది. క్రమంలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ఎస్టీ హాస్టల్‌లో మాత్రమే 39 మంది విద్యార్థులు చేరారు. విద్యార్థులు చేరకపోవడంతో బీసీ, ఎస్సీ హాస్టళ్లు మూతపడ్డాయి. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన హాస్టల్ భవనాలు నిరుపయోగంగా మారాయి. ఎస్సీ హాస్టల్‌లో సిబ్బంది ఉన్నప్పటికీ





విద్యార్థులు లేక మూతపడి నిరుపయోగంగా ఉన్న బీసీ, ఎస్సీ హాస్టల్ భవనాలు

రెండు వైపులా ప్రహరీ కూలిపోయింది. నిర్వహణ లేక బీసీ హాస్టల్ చెత్తాచెదారంతో నిండిపోయి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సంగెంలో హాస్టళ్లు.. గవిచర్లలో మోడల్ స్కూల్

మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు నిర్మించారు. మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతి బా పూలే గురుకులాలు ఏర్పాటైనప్పటి నుంచి ప్రభుత్వ హైస్కూళ్లలో విద్యార్థుల సంఖ్య తగ్గడం మొదలైంది. మండల కేంద్రంలో భూమి లభ్యత లేకపోవడంతో మండల కేంద్రం నుంచి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న గవిచర్లలో మోడల్ స్కూల్ నిర్మించారు. విద్యార్థులు లేక బీసీ, ఎస్సీ హాస్టళ్లు మూతపడ్డాయి.

వసతి లేక ఓగ్లాపూర్‌లో ఎంజేపీ..

మండలానికి మంజూరైన మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలకు వసతి సౌకర్యం లేక కొంతకాలం పరకాలలో, తర్వాత దామెర మండలంలోని ఓగ్లాపూర్‌లోని ఓ ప్రైవేట్ భవనంలో నిర్వహించబడుతోంది. అక్కడి నుంచే సంగెం, గవిచర్ల మోడల్ స్కూళ్లలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలకు, సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులను తీసుకెళ్లి పరీక్షలు రాయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి బీసీ, ఎస్సీ హాస్టళ్లను వినియోగంలోకి తీసుకురావడంతోపాటు ఎంజేపీకి భూమి కేటాయించి భవనం నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, అధికారులు చొరవ చూపాల్సి ఉంది.

కాంగ్రెస్ నాయకులను నిలదీయండి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రావు

- మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్

ఖానాపురం : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరారు. మండలంలోని బుధరావుపేటలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేలా నూతన డ్రామాలకు తెరలేపిందని విమర్శించారు. రుణమాఫీ సైతం అసంపూర్తిగానే జరిగిందని, రైతులతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని తెలిపారు. రైతులకు బోనస్ డబ్బులు కూడా జమ చేయకుండా మోసపూరిత విధానాలు అవలంబిస్తోందంటూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఎన్నికల హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, నాయకులు ఆబోతు అశోక్, రాజు, మౌలానా, బాలు, యాకూబ్ పాషా, నర్సయ్య, వెంకన్న, వెంకటేశ్వర్లు, మురళీ, కరుణాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి కిరాణా షాపు ఏర్పాటు

సంగెం : మండలంలోని చింతలపల్లికి చెందిన దివ్యాంగుడు అల్లెపు భరత్‌కు ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ వెన్నుదన్నుగా నిలిచింది. హోప్-4 స్పందన ఆధ్వర్యంలో పీఏ చాప్టర్, పెన్సిల్వేనియా(యూఎస్‌ఏ) ఆర్థిక సహకారంతో స్వయం ఉపాధి కల్పనలో భాగంగా కిరాణా షాపు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా షాపును సంస్థ సభ్యుడు దయ్యాల మహేశ్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. భరత్ ఎనిమిదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కాగా వెన్నెముక దెబ్బతిని వీల్‌చైర్‌కు, మంచానికి పరిమితం అయ్యాడని తెలిపారు. భరత్‌కు భార్య, ఇద్దరు పిల్లలుండగా కుటుంబ పోషణలో ఇబ్బంది పడుతుండగా సంస్థ ద్వారా రెండేళ్లుగా యూరినల్ బ్యాగులు, డైపర్స్, క్యాథిటర్, కాటన్ రోల్స్, బెటాడిన్ అయింట్‌మెంట్లు, డెట్టాల్, గ్లౌజెస్, హైడ్రోజన్ క్లోరైడ్ వంటి మెడికల్ కిట్లను ప్రతినెలా పోస్టు ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పోషణ భారమైన క్రమంలో భరత్‌కు రూ.1.70 లక్షల సాయంతో కిరాణా షాపు ఏర్పాటు చేయించినట్లు వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో హోప్-4 స్పందన సమన్వయకర్త డాక్టర్ అరికపూడి రఘు ఆధ్వర్యంలో 115వ షాపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



షాపు ప్రారంభం సందర్భంగా భరత్ కుటుంబంతో మహేశ్

కమిటీ ఎన్నిక



గీసుకొండ : మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం వద్ద బ్యాండు వాయిద్య కళాకారుల సంఘం జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజు నాగరాజు అధ్యక్షత వహించారు. అధ్యక్షుడిగా చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెండి బాబు, ఉపాధ్యక్షుడుగా మడిపెద్ది వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పాడేటి రాజు, గౌరవ అధ్యక్షులుగా మద్దికుంట్ల యాదగిరి, దొడ్డేపల్లి భిక్షపతి, సహాయ కార్యదర్శులుగా బషీర్, మహబూబ్ పాషా, జన్ను జంపయ్య, నబీ, సభ్యులుగా మిడిపిద్ది రాములు, మిట్టగడువుల రవీందర్, పెద్దపర్లపల్లి వాసు, గాదరి మల్లయ్య, యాకూబ్, నంగునూరు శంకర్, అమీర్ పాషా ఎన్నికయ్యారు.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే ధ్యేయం

- బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు, ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని ఊకల్‌లో శ్రేణులతో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. ప్రతి కుటుంబానికీ కనీసం ఒక్క పథకమైనా వర్తించిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేదలు సంక్షేమ పథకాలు వర్తించక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. భవిష్యత్‌లో మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అధిక స్థానాల్లో గెలిపించుకునే దిశగా శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన పథకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బద్దం వేణుగోపాల్‌రెడ్డి, లేతాకుల మధూకర్‌రెడ్డి, ఐత రాంచందర్, గజవెల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

మున్సిపాలిటీల్లో 'ఈజీఎస్' వర్తింపజేయాలి

- డీఎస్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి

వర్ధన్నపేట : చట్ట సవరణ చేసైనా మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) వర్తింపజేయాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎస్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పని దినాలతోపాటు వేతనం పెంచాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, కనీస వేతనం రూ.22 వేలు అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2027లో కాకుండా ఈ ఏడాదే కులగణనను చేపట్టి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారుమూల యాకూబ్, పట్టణ కమిటీ అధ్యక్షుడు మునగాల అరుణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల మిథున్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

మృతదేహం లభ్యం



సంగెం : మండలంలోని ఆశాలపల్లి నల్లకుంటలో గల్లంతైన కొంగరి వెంకటయ్య(70) మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఫైర్ రెస్క్యూ టీం ఏఎస్సై షరీఫ్‌పాషా ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, గ్రామస్తులు బోటుద్వారా వంతెనతో కుంటలో గాలించగా వెంకటయ్య మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

అన్ని రంగాల్లో ముందుండాలి



మహాసభలో మాట్లాడుతున్న అశోక్‌కుమార్



రవీందర్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి అశోక్

నర్సంపేట : ప్రజాసేవతోపాటు అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు ముందుండాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్ ఆకాంక్షించారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ద్వితీయ కార్యవర్గ సమావేశానికి అశోక్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్య కుటుంబాలు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి ఇతర రంగాల్లో రాణించడంతోపాటు సామాజిక సేవల్లోనూ మరింత ఉత్సాహంగా భాగస్వాములు కావాలని సూచించారు. పేద ఆర్యవైశ్యులకు చేయూత అందించాలని కోరారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లోనూ రాణించి ఆర్యవైశ్యుల కీర్తి ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. అనంతరం మహాసభ ప్రతినిధులు దొడ్డ రవీందర్, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహాసభ జిల్లా కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపోరాటాల నిర్మాణమే నిజమైన నివాళి

- ఎంసీపీఐ(యూ) నేత ఉపేందర్‌రెడ్డి

నర్సంపేట : ప్రజాపోరాటాల నిర్మాణమే కమ్యూనిస్టు అమరులకు నిజమైన నివాళి అని ఎంసీపీఐ(యూ) పొలిట్‌బ్యూరో సభ్యుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన డివిజన్ కమిటీ సభ్యుడు కుక్కల యాకయ్య సంతాప సభకు ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. యాకయ్య కష్టజీవుల హక్కుల కోసం జరిగిన పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిజాయితీగా ఎర్రజెండా పట్టుకుని పోరాటాలు నిర్మించిన నాయకులు చిరస్మరణీయులని చెప్పారు. తొలుత యాకయ్య చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ మసూద్, నాయకులు రామ సాంబయ్య, మోటం సురేశ్, బండారి మల్లేశ్, మార్త నాగరాజు, డాక్టర్ కోటేశ్వర్, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, యాదగిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి, నాయకులు

నివాళి



వర్ధన్నపేట : పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ 1వ డివిజన్ కమిటీ అధ్యక్షుడు జాగిల్ల వీరస్వామి తల్లి నర్సమ్మ, కొండేటి ఎర్ర బాబు కూతురు త్రివేణి మృతి చెందగా వారి మృతదేహాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు.

సంఘమేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడికి..

సంగెం : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అప్పె నాగార్జున శర్మ తండ్రి, సంఘమేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడు నాగేశ్వర ప్రసాద్ శర్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి నివాళులర్పించారు. అలాగే గ్రామానికి చెందిన మేదరి స్వాగత్, వెంకటాపురంలో కొమ్మారెడ్డి రాజారెడ్డి మృతి చెందగా వారి మృతదేహాలకు ధర్మారెడ్డి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, 17వ డివిజన్ కార్పొరేటర్ బాబు, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సారంగపాణి, సుదర్శన్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సదానందం, కుమారస్వామి, మల్లయ్య, గోవర్ధన్, సుంకరి శివ, గోలి రాజయ్య, కుందుల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

- బీజేపీ ఆధ్వర్యంలో రచ్చబండ

ఐనవోలు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో ఆదివారం రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ 11 సంవత్సరాల పాలనలో తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిపేందుకు శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పెండ్లి తిరుపతి అధ్యక్షతన రచ్చబండ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో పల్లెప్రకృతి వనం, స్మశాన వాటిక, తెల్ల రేషన్ కార్డులకు 3 నెలల ఉచిత బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 6వేలు, పీఎంశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షుడు ఆనందం, కార్యదర్శి విక్రమ్, నాయకులు భాస్కర్, రాజు, ఆగారెడ్డి, మోహన్, అశోక్, సతీశ్, కుమార్, సంపత్, పూర్ణచందర్, అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాడిపల్లి రాజేశ్వర్‌రావు

ఆర్థికసాయం



అనిల్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాకతీయ పరపతి సంఘం సభ్యులు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందకు చెందిన బొంతల అనిల్‌కుమార్ ఒరిస్సాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి కాకతీయ పరపతి సంఘం సభ్యుడు ఆదివారం రూ.25 వేల సాయం అందజేశారు. అనిల్‌కుమార్ సంఘంలో సభ్యుడు కావడంతో నివాళులర్పించి నగదు అందించారు. తొలుత అనిల్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మురారికార్ భాస్కర్, సభ్యులు మోడెం కుమారస్వామి, పెంచాల కుమారస్వామి, తుళ్ల కుమారస్వామి, ఎరుగొండ వేణుగోపాల్, బండి రవి, జనగాం సతీశ్, అడ్లూరి కృష్ణమూర్తి, మైడం శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చింతనెక్కొండలో..



నగదు అందిస్తున్న నాయకులు

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు దబ్బెట నరేశ్ తల్లి లక్ష్మి ఆదివారం మృతి చెందగా బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ గటిక సుష్మ మహేశ్ ఆర్థికసాయం అందజేశారు. తొలుత లక్ష్మి మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మర రాజు, దబ్బెట యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పెరక సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లలో కొత్తగా ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 8121921916, 9948410004లను సంప్రదించాలని కోరారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఆత్మకూరు : ఉద్యమకారులకు ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై క్యాబినెట్‌లో చర్చించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంతో మంది తెలంగాణ ఉద్యమకారులు ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వాములయ్యారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బాబుమియా, ప్రధాన కార్యదర్శి రాజయ్య, మాజీ సర్పంచ్ సామెల్, తెలంగాణ ఉద్యమకారులు జనార్దన్ రెడ్డి, రాజు, గణపతి, నర్సయ్య, స్వామి, పైడి పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాపాడుకోవాలి

ఖిలా వరంగల్ : కారికుల హక్కులను కాపాడుకోవాలని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్. రంగయ్య సూచించారు. వరంగల్ ఉర్సు గుట్ట వద్ద సీపీఎం జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవనంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా శిక్షణ తరగతులు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్రం విభజించిందని అన్నారు. పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. దోపిడీ – మూలాలు అనే అంశంపై సీఐటీయూ నాయకుడు టి.ఉప్పలయ్య ప్రసంగించారు. ఉసిల్ల కుమార్, వనదాసు దుర్గయ్య, మాదాసి దివ్య, ఇనుముల ఎలిషా తదితరులు పాల్గొన్నారు.